# పదవులు కాదు.. కార్యకర్తలే పార్టీకి శాశ్వతం..!

**- ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**





**చిప్పగిరి,జనవరి 28,ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పదవులు ముఖ్యం కాదు..కార్యకర్తలే ముఖ్యమని..ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరి వైకాపా కేంద్ర కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలో పార్టీ అనుబంధ విభాగాలలో పదవులు చేపట్టిన ఆస్పరి మండలానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి(రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు), బాలయ్యశెట్టి(వాణిజ్య నియోజకవర్గం అధ్యక్షులు),లక్ష్మన్న యాదవ్(కళాకార కల్చర్ నిఇయోజకవర్గ అధ్యక్షులు),డి అశోక్(ఆలూరు యూత్ వింగ్ అధ్యక్షులు)కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ వైకాపా పార్టీ ఆవిర్భావం నుంచి వైకాపాకు కార్యకర్తలే బలంగా ఉన్నారని,ఉంటారని ఆయన అన్నారు. నేడు వివిధ అనుబంధ విభాగాలలో పదవులు చేపట్టిన ప్రతిఒక్కరు పార్టీకి కష్టపడి వెన్ను దండగా ఉండి పార్టీని బలోపేతం చేయాలని అందరిని కలుపుకొని పోయి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని వారికి సూచించారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మన్న యాదవ్,బాలయ్యశెట్టి,డి అశోక్‌లు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి వివిధ అనుబంధ విభాగాల్లో పదవులను ఇవ్వడం మాకు చాలా గౌరవంగా ఉందని వైకాపా పార్టీ అధ్యక్షులు,మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. అందరిని కలుపుకొని నియోజకవర్గాలలో మన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షితో పాటు వివిధ హోదాలలో పార్టీ పదవులు చేపట్టిన వారందరిని శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండలం నుండి వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

29 జనవరి , 2025 | బుధవారం | పేజీలు 4


## వికశిత భారత్ లక్ష్యంగా.. విద్యార్థి, యువత పనిచేయాలి

**– ఎం.పి. డా.బైరెడ్డి శబరి**

**నంద్యాల,జనవరి 28,ప్రభాతవార్త ప్రతినిధి:**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుల విజన్‌కు అనుగుణంగా వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులు, యువకులు పని చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ ఆవరణంలో భారత్ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కారించుకొని జాతీయ స్థాయి యువజనోత్సవాలలో ప్రతిభ చూపిన శీలం హిమబిందు, షేక్ అమీర్ హుశ్శేన్ లకు ఎం.పి.బైరెడ్డి శబరి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఇటీవల జాతీయ స్థాయి యువజనోత్సవాలలో కేంద్ర ప్రభుత్వం నిర్వమించిన ప్రతిభా పోటీల్లో నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థి శీలం హిమబిందు భవిషత్తు కోసం మౌళి సదుపాయాలు నిర్మించడం అన్న అంశంపై, షేక్ అమీర్ హుశ్శేన్ భారత దేశాన్ని ప్రపంచశక్తిగా మార్చడం అన్న అంశంపై ఇద్దరు అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థులను ప్రోత్సాహించిన తల్లిదండ్రులను, అధ్యాపకులను ఎం.పి.అభినందించారు.



# ‘రియల్’ దందా.!

- ప్లాట్లుగా మారుతున్న వ్యవసాయ భూములు
- ఎమ్మిగనూరులో భారీగా నూతన వెంచర్లు
- అనుమతులు తీసుకోకుండానే అమ్మకాలు
- కన్వర్షన్ లేకుండానే అన్ని అనుమతులా..!?
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న
- రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- చర్యలకు అధికారులు వెనుకడుగు..!



“ఎమ్మిగనూరు పట్టణంలో మూడు సెంట్లు స్థలం దొరికితే సొంత ఇల్లు కట్టుకోవాలని బావించే వారే ఎక్కువ మంది ఉంటారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ కూడబెట్టుకున్న సోమ్ముతో సొంత మండలంలో ప్లాట్ కొనుక్కోవాలని ఆశపడేవారు ఎక్కువ మంది ఉంటున్నారు. ఈ పరిస్థితే ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారగా..కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. పచ్చని పంటపోలాలను నాశనం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులకు కోట్ల కట్టలను ఆశ చూపుతూ వ్యవసాయ భూములను కొనుగోలు చేస్తున్నారు. కొంటే కొన్నారు గానీ వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నందున నిబంధనల ప్రకారం దానిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలి. ఇందుకు గాను మార్కెట్ విలువపై ఐదు శాతం కన్వర్షన్ ఫీజును రెవిన్యూశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎమ్మిగనూరు ప్రాంతంలోని రియల్టర్లు ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి కన్వర్షన్ ఫీజుకు ఎగనామం పెడుతూ రియల్ దందాను జోరుగా సాగిస్తున్న తీరుపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.”

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 28 ప్రభాతవార్త:** విద్యా, వ్యాపార కేంద్రంగా భాసిల్లుతుం డటం, పట్టణ జీవితంపై ఆసక్తితో చాలా మంది పల్లెవాసులు ఎమ్మిగనూరు బాట పట్టడంతో ఇక్కడి జీవన పరిస్థితుల్లో అన్యూహ్య మార్పులు వచ్చాయి. పట్టణానికి నలుదిక్కులు ఉన్న రోడ్లలో కళాశాలలు, వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడంతో గత కొన్నేళ్లుగా భూముల ధరలు అమాంతంగా పెరిగాయి. దీంతో రియల్ ఏస్టేట్ దందా తెరపైకి రావడమే కాకుండా జిల్లాలో, ఏ పట్టణంలో కూడ పలకని భూమి ధర ఇక్కడ సెంటు పలుకుతుందంటే ఆతిశయోక్తే కాదు. ఇంటి స్థలాల ప్లాట్లకు ఎక్కడలేనంత డిమాండ్ ఉండటం, ఇప్పటికే రియల్ ఏస్టేట్ వ్యాపారంలో చేయి తిరిగిన కొంతమందికి బైర్లుకమ్మె ఆదాయం తమ సొంతమైంది. ఈ నేపథ్యంలో ఎమ్మిగనూరు పట్టణ శీవారులోని హైకోండ ప్రాంతంలో ఓ రియల్ ఏస్టేట్ వ్యాపారి ఒక ఎకరనర వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి నూతన వెంచర్ వేయడం జరిగింది.ప్రభుత్వ ఆదాయానికి ఏలాంటి ఆదాయం చెల్లించకుండా భారీగా నూతన వెంచర్ ను ఏర్పాటు చేశాడు. అయితే అధికారులకు లక్షల్లో మామూళ్లు ముట్టచెప్పి ఈ నూతన వెంచర్ ను ఏర్పాటు చేసినట్లు సమాచారం.ఈ నూతన వెంచర్ నందు అందమైన మ్యాప్‌ను తయారు చేయడంతో పాటు ప్రస్తుతం ఆ వెంచర్‌లో మట్టి రోడ్లను వేస్తున్నాడు. వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు మునిసిపల్ శాఖకు మార్కెట్ విలువ ఆదారంగా చెల్లించాల్సిన ఫీజును చెల్లించక కొంత శాతాన్ని స్టాంప్ డ్యూటీని చెల్లించి...

• వివరాలు 2లో

## బాధితులకు అండగా ఉంటాం

**– మంత్రి టిజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, జనవరి 28, ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధితులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీభరత్ పరిహారం అందజేశారు. కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన బోయ వెంకట లక్ష్మీకి కర్నూలు నగరలోలోని మంత్రి కార్యాల యంలో రూ.2 లక్షల చెక్కును అందజేశారు. టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌తో కలిసి బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా తిరుమల దర్శనం చేయించాలని బాధితులు అడగ్గా అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమెకు తెలిపారు.

## పరిశ్రమలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**ఆదోని, జనవరి 28,ప్రభాతవార్త**



పట్టణ శివారులోని సిసిఐ (కాటన్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలైన ఎన్‌డిబిఎల్, ధార శ్రీ పరిశ్రమలను మంగళవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించి, పరిశ్రమల పనితీరును పరిశీలించారు. జిల్లా మార్కెట్‌యార్డు ఏడిఈ నారాయణమూర్తి,సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి,సిసిఐ నిర్వాహకులు భరత్ కుమార్, గౌతమ్,ఉప తహశీల్దారు గూండాల నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా.. రేషన్ దందా..!



- నిరుపేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలింపు..
- రూ.కోట్లలో బిజినెస్
- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

రూ.2లకే కిలో బియ్యం అనే పథకాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేదల బ్రతుకున దేవుడై నిలిచిన వ్యక్త అన్న నందమూరి తారక రామారావు. దీన్ని బట్టి పాఠకులకు అర్థం కావాలి అప్పట్లో బియ్యానికి ఎంత విలువ ఉండేదోనని.. ఇప్పటికీ చాలామందికి తెలియని విషయం ఏమిటంటే రేషన్ బియ్యంతో రోజు ఒక్క పూ భోజనం చేసిన చాలు అనే బతుకులు చాలా ఉన్నాయి. మన సమాజంలో మరికొందరి పరిస్థితి అయితే ఆ రేషన్ బియ్యం దొరకక పస్తులు ఉంటున్న కుటుంబాలు కూడా చాలానే ఉన్నాయి. ఇప్పటికీ చదువుతుంటుంటే మనకు ఎంతో బాధ కలుగుతుంది. అయితే ఇప్పుడున్న సమాజంలో రేషన్ బియ్యాన్ని నిరుపేదలకు చేరకుండ పందికొక్కుల వలె ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది వ్యక్తులు వాటిని సొమ్ము చేసుకోవడానికి నిరుపేదలకు చెందాల్సిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే విషయాన్ని కొంతకాలం కిందట డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.

**ఆదోని అర్బన్,జనవరి 28,ప్రభాతవార్త**

రేషన్ బియ్యం నిరుపేదలకు చేరకుండ కొంతమంది అధిక ధరలకు ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు సరఫరా చేస్తున్నారని దీనిని అడ్డుకోకపోతే మన దేశం చాలా నష్టపోతుందని ఆయన గట్టిగానే ఆవేదనను వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర డిప్యూటీ సిఎం రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని తెలిపినా ఆదోని నియోజకవర్గంలో మాత్రం రేషన్ బియ్యం దందా రోజురోజుకు ఇష్టారాజ్యంగా మారుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇది ఎంతలా ఉంది అనడానికి రాజకీయ పలుకుబడి ఉన్న కొంతమంది కొన్ని రేషన్ దుకాణాలలోకి వెళ్లి నేరుగా బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ఆటోలలో వారికి కావాల్సిన చోటుకు తరలిస్తున్నారంటే ఎంత ధైర్యంగా ఈ పని చేస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం వారికి రావాల్సిన ముడుపులు వారు తీసుకుని తమకు ఏమీ తెలియదు అన్న రీతిలో వ్యవహరిస్తున్నట్లు కనబడుతుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కొంతమంది ప్రజానాయకుల అండదండలతో ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది వ్యక్తులు ఒక సిండికేట్‌గా మారి పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా..

• వివరాలు 2లో

# కారు బోల్తా.. మహిళ మృతి







**ప్యాపిలి జనవరి28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతుదొడ్డి సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం కారు బోల్తా పడిన ప్రమాదంలో శ్రీలత(38) అనే మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుండి కదిరికి టిఎస్ 09ఈజడ్ 7976 నెంబరు గల మారుతి సుజికి కార్లుఓ వెళ్ళుతుండగా పోతుదొడ్డి సమీపంలో అదుపు తప్పి బోల్తా పడిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదంలో భార్య శ్రీలత మృతి చెందగా ఆమె భర్త, కుమారుడు గాయపడ్డారని, వారిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జుగా మారింది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారిసు _న్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసు తెలిపారు. పోతుదొడ్డి సమీపంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# రెగ్యులర్ ఎంపిడివో లేక.. గాడి తప్పిన పరిపాలన

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రటరీలు, మండల సచివాలయ సిబ్బంది
- ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెలుతున్నారో అర్థంకాక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు

**ఆలూరు రూరల్, జనవరి28, ప్రభాతవార్త:** ఆలూరు మండలానికి రెగ్యులర్ ఎంపిడివో లేకపోవడంతో సిబ్బంది తాము ఆడిందే ఆట పాడిందే పాటగా మండలంలో కొనసాగుతుంది. దాదాపు ఎనిమిది నెలల నుండి ఇన్‌చార్జ్ ఎంపిడివోనే విధులు నిర్వహిస్తుండడంతో కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెలుతున్నారో అర్థంకాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ ఎనిమిది నెలల్లోనే ఆలూరుకు ముగ్గురు ఇన్‌చార్జ్ ఎంపిడివోలు మారడంతో ఎవరు రెగ్యులర్ ఎంపిడివోనో అర్థంకాక ఇటు సిబ్బందితోపాటు ప్రజలు అయోమయంలో పడ్డారు. ఇటీవలే తుగ్గలి ఏఎస్‌వోను ఇన్‌చార్జ్‌గా ఎంపిడివో నియమించడంతో ఆయన వారంలో రోజులు ఆలూరులోని కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి వెలుతుండడంతో ఆఫీస్‌లో సిబ్బంది వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ సెక్రటరీలు ఎప్పుడు విధులకు వస్తున్నారో ఎప్పుడు వెలుతున్నారో అర్థంకాక గ్రామీణ ప్రజలు కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న ఎప్పుడు చూసినా సచివాలయాల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. అయితే కొంత మంది ప్రజలు ఉన్న సిబ్బందిని అడిగితే ఫీల్డ్ మీదకు వెళ్లారని కుంటి సాకులు చెబుతున్నారని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక కొంత మంది సచివాలయ సిబ్బంది ఆఫీస్‌కు వచ్చి బయోమెట్రిక్ వేసి వారి వారి సొంత పనులకు వెలుతున్నారని అక్కడ ఉండే గ్రామ సర్పంచ్‌లు మరియు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ ఎంపిడివోను నియమించాలని గ్రామీణ ప్రాంత ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.









# 20 సూత్రాల కార్యక్రమాల అమలును పటిష్టంగా నిర్వహించండి

: లక్ష్యసాధ్ధనలో వందశాతం ఫలితాలు సాధించాలి

: 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్

2లో





**నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి :** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా 20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 20 సూత్రాల ఫార్ములా కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులు సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసి సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వికసిత్ నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకు అధికార యంతరంగం కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 113 కోట్ల రూపాయలకు గాను 92 కోట్లు ఖర్చు పెట్టారని ఇంకా 21 కోట్లు ఖర్చు...

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు

: కలెక్టరేట్ జనంతో కిటకిట..

: నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు గట్టి బందోబస్తు

**నంద్యాల,జనవరి 28,ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎంపీ శబరి మా.. వినతులు తీసుకొని అధికారుల ద్వారా పరిష్కారం చూపించు అంటూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భాధితులు వినతి పత్రాలతో తరలిరావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు భాధితులు పోటీ పడడంతో తీవ్ర వత్తిడి కావడంతో పరిస్థితిని గమనించిన నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు పోలీస్ బందోబస్తు మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించారు. ఆత్మకూరు మండలం ముష్టపల్లె, సిద్దపల్లె, పెద్ద అనంతపురం గ్రామస్థులు కర్నూలు గుంటూరు జాతీయ రహదారి నిర్మాణం వల్ల మా గ్రామాలకు ప్రస్తుతం ఉన్న రహదారి మూసుకుపోతుందని, మండల కేంద్రం ఆత్మకూరుకు వచ్చేందుకు అదనంగా మూడు కిలోమీటర్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లి, రావాల్చి వస్తుందని నేషనల్ హై వే అధికారుల ద్వారా మా గ్రామాల సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల మండలం అయ్యాలూరిమెట్ట వద్ద 167 రీ జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, స్థలాలు జీవనధారం కోల్పోతు న్నామని, ముళ్ల చెట్లతో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ భూములకు గజం రూ. 5000 వేలు, 40 ఏళ్లుగా నివాసం ఉన్న మా పక్కా ఇళ్లకు గజం రూ. 1500 లు ఇవ్వడం అన్యాయం అని మాకు పరిహారం పెంచి ఇప్పించాలని అయ్యలూరు మెట్ట భాదిత మహిళలు ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి పి మస్తాన్ వలి ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ వారు అర్హులైన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, సెల్ ఫోన్లు, ల్యాఫ్ ట్యాప్ లు తదితర ప్రభుత్వం అందించేవి ఇవ్వడం లేదని వాటిని ఇప్పించి దివ్యాంగులకు మనో దైర్యం కల్పించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. ఇలా గ్రామ సమస్యలు, వ్యక్తిగత, ప్రభుత్వం నుంచి రావాల్చిన నిధుల బకాయి తదితరు సమస్యలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రాల రూపంలో భాధితులు అందించారు. మీ అందరికి అధికారుల ద్వారా దశల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.



## 20 సూత్రాల కార్యక్రమాల అమలును పటిష్టంగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి ) :

చేయాల్సి ఉందని నిధులు మునిగిపోకుండా ప్రణాళిక విధంగా ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయంలో తేడాలు ఉన్నందున విచారణ చేయాల్సిందిగా చైర్మన్ జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఉపాధి వేతన దారుల కూలీ 300 రూపాయలు అయితే జిల్లాలో సగటున 246 రూపాయలు మాత్రమే వుందని దినసరి సరాసరి రేటును పెంచేందుకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు.జల జీవన్ మిషన్ కింద బోర్లపై ఆధారపడకుండా దీర్ఘకాలికంగా నీటి వనరుల లభ్యత ఉందో దాని ఆధారంగా జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 400 కోట్లతో 1568 పనులు ప్రారంభించగా అందులో 1203 పనులు రద్దు చేసిందన్నారు. చేపట్టిన పనుల నాణ్యత పై పరిశీలించాలని చైర్మన్ సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రహదారి రహదారుల నిర్మాణాల పనులు వేగంగా జరగాలన్నారు. స్వయం సహాయక బృందాల మహిళలను లక్షాధికారులు చేయాలన్న లక్ష్యంతో లక్పతి దీధిస్ పథకంలో భాగంగా జిల్లాలో 86,799 మందిని లక్షాధికారులుగా మార్చేటువంటి కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సంబంధించి 46,626 గృహాలు మంజూరు కాగా ఇప్పటికీ 27,126 ఇల్లు పూర్తయ్యాయని, పూర్తి చేసిన కాలనీల్లో జీవనానికి అవసరమయ్యేలాగా విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎం ఏ వై గ్రామీణ ప్రాంతాలలో 12,689 గృహాలకు గాను 2822 పూర్తయ్యాయని, 11680 టిట్కో గృహాలకు గాను పూర్తయిన 5000 గృహాలను లబ్ధిదారులు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వానికి నివేదించి పనులు చేపట్టాలన్నారు.పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటి సరఫరా కోసం అమృత్1 కింద 158 కోట్ల అంచనాలతో కేటాయించిన 98 పనులకు గాను 144 కోట్లు ఖర్చు చేసారని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత2 కింద మంజూరైన నిధులను సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను కూడా పూర్తి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో 72,000 గృహాలకు గాను 69 వేల గృహాలు కొళాయి కనెక్షన్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమృత్2 ద్వారా నీటి సరఫరా కోసం 23.56 కోట్లు, బేతంచెర్ల లో 45 కోట్లు కేటాయించారని పనులు వేగవంతం చేసి త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు.పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచడంతో పాటు స్వయం సహాయక బృందాల సభ్యులతో అనుసంధానం చేసి గ్రామీణ ప్రజల ఆహ్వాన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు ఈ పథకం కింద ఇప్పటి వరకు 82,414 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. పీఎం కుసుం ద్వారా నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పథకంపై ప్రత్యేక దృష్టి సాధించాలని చైర్మన్ ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద గత ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రతి యూరియా బ్యాగ్ పై 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లాలో సంవత్సరానికి లచ్చమెట్రీ టన్నుల యూరియా పైన సబ్సిడీ అందుతోందని చైర్మన్ వివరించారు.నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలను పర్యాటక రంగానికి అనుసంధానం చేసి స్పిరిచువల్ టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నల్లమల్ల అడవులలో వైల్డ్ లైఫ్ సెంచరీ, జంగిల్ సఫారీ కి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని 11300 వీధి వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. పీఎం విశ్వకర్మ 18 రకాల చేతివృత్తుల పనివారలకు కూడా రుణాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రగోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో పనులు లేక కూలీలు వలస వెళుతున్నారని ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవచ్చని దీంతో నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. జిల్లాల పునర్విభజనలో నంద్యాల జిల్లాకు అన్యాయం జరిగిందని అన్ని రంగాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా.. రేషన్. దందా..!

(మొదటి పేజీ తరువాయి ) :

తరలించేందుకు ఒక పెద్ద వ్యవస్థనే నడుపుతున్నారనే ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. ఈ రేషన్ బియ్యం దందా నుండి నెలకు కోట్లలో డబ్బులు చేతులు మారుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు ఇది ఏ రేంజ్‌లో ఉందోనని. ఇప్పటికైనా ఆదోని నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందాను ఆపేందుకు ఉన్నతస్థాయి అధికారులు చొరవ తీసుకుని అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని అలా చేస్తే తప్ప ప్రజా నాయకులపై,అధికారులపై ప్రజలకు ఉన్న నమ్మకం సన్నగిల్లదని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శివరాముడును ప్రభాతవార్త వివరణ కోరగా రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై కఠినంగా వ్యవహరిస్తున్నామని అలాంటివి జరిగితే ఉపేక్షించేది లేదని అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని ఆయన తెలిపారు.

## 'రియల్' దందా.!

(మొదటి పేజీ తరువాయి ) :

రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంది. అయితే ఏ ఒక్క ప్రభుత్వ శాఖకు పైసా కూడ చెల్లించకుండా కేవలం రైతుల వద్ద అగ్రిమెంట్ మాత్రమే చేసుకొని అందమైన మ్యాప్‌ను చూపుతూ సెంటు స్థలానికి లక్షలు వసూళ్లు చేస్తూ విక్రయాలు ప్రారంభించారు. ప్లాట్లు కొన్న వారికి పొలాల రైతులతోనే రిజిస్ట్రేషన్ చేయించి తాను చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ నుండి తప్పించుకుంటున్నారు. ఇక లేఅవుట్ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారులకు 40 అడుగులు, అంతర్గత రహదారులకు 33 అడుగుల రోడ్లు వేయాల్సి ఉండగా మ్యాప్‌లో మాత్రం వాటిని చూపి వెంచర్లలో మాత్రం రోడ్ల సైజులను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామ మున్సిపల్ కమిషనర్ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న వెంచర్లను పరిశీలించి లే అవుట్‌లు లేకపోవడం, కన్వర్షన్ కాకపోవడం వల్ల వాటిని ఆన్‌లైన్ చేయలేదు. వాటిని రిజిస్ట్రేషన్ చేయవద్దని కోరారు. ఇలా ఖాళీ స్థలాల పేరుమీద రిజిస్ట్రేషన్ కాకుండా రైతుల పేరుమీదనే రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. కొంతమంది రియల్ ఎస్టేట్ దారులు రాజకీయ పలుకుబడి వల్ల ఒత్తిడి తెస్తుంటూ రిజిస్ట్రేషన్‌లను కన్వర్షన్ లేకుండానే చేయించుకున్నట్లు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తమకు అనుకూలమైన వారిని ఉండే విధంగా చూసుకుంటూ రిజిస్ట్రేషన్‌లను పూర్తి చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్‌లు చేసే సమయంలో ఖాళీ స్థలాల ధ్రువీకరణ ప్రతాలతో పాటు వాటికి సంబంధించిన లింకు డాక్యుమెంట్‌లను పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్‌లు చేయాలి. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులకు ముడుపులు ముట్టచెప్పి గుట్టుచప్పుడుగా ప్రభుత ్వ నిబంధనలను తుంగలో తోక్కి రిజిస్ట్రేషన్‌లు చేయించుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎమ్మిగనూరులో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ శాఖకు ఏలాంటి ఆదాయ పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖకు భారీగా గండీ కొడుతున్న రియల్ ఎస్టేట్ (దందా) వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **– చర్యలకు అధికారులు వెనకడుగు.!**

ఎమ్మిగనూరు పట్టణంలో, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నూతన వెంచర్లపై ఇటు మున్సిపల్ అధికారులు, అటు రెవిన్యూ అధికారులు నోరు మెదపడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని హైకోండ సమీపంలో, మండల పరిధిలోని గుడికల్, కలుగోట్ల, సోగనూరు గ్రామ సమీపంలో, ఎమ్మిగనూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక బాగంలో దాదాపు ఆరు ఎకరాల్లో నూతన వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తోక్కి రియల్ దందాను జోరుగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఏలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా వెంచర్లు వేసి సెంట్ స్థలానికి లక్షల్లో వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోకుండా ఫైసల్ వసూల్ చేసుకొని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకోక్క అధికారికి దాదాపు లక్షల రూపాయలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముట్టచెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తునా ్నయి. దీంతో కళ్లముందు అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా వాటిపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండీ కొడుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గత కొన్ని నెలల క్రితం అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకొని ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ నిలుపుదల చేశారు. కొద్ది రోజుల అనంతరం తిరిగి రిజిస్ట్రేషన్ చేయడం మొదలు పెట్టడంతో అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. కోట్లలో వ్యాపారం జరుగుతున్నందున ఆదాయ పన్ను శాఖ అధికారులు ఈ వెంచర్ల నిర్వహకుల లావాదేవీలపై నిఘా ఉంచితే లక్షల్లో ఆదాయ పన్ను రూపంలో ప్రభుత్వానికి చేరుతుంది. ఆ దిశగా ఆదాయ పన్ను శాఖ, జిల్లా అధికారులు దృష్టి సారిస్తారో.? లేదా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇచ్చే కాసులకు వదిలేస్తారో.? వేచి చూడాల్సిందే అంటున్నారు ప్రజలు.

## వెల్దుర్తి ఎస్సై అశోక్‌కు సన్మానం



**వెల్దుర్తి, జనవరి28,ప్రభాతవార్త:** గణతంత్రదినోత్సవం సందర్భంగా వెల్దుర్తి ఎస్సై అశోక్‌కు ఉత్తమసేవలు అందించినందున జిల్లాకలెక్టర్ రంజిత్‌బాషా,జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమసేవా అవార్డు అందుకున్నారు.ఈ విషయంపై హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ సభ్యులు స్పందించి వెల్దుర్తి ఎస్సైను పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువ,పూలమాలలతో వారు సన్మానించారు.ఉత్తమసేవలకు అరుదైన అవార్డు దక్కిందని ఎస్సైకు వారు శుభాకాంక్షలు తెలిపారు.వెల్దుర్తి మండలంలో బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ,దృష్టికి రాని అభాగ్యులను,అనాథలను తనే తెలుసుకొని మానవత్వం చాటుతూ తన వంతు సహాయ సహాకారాలు అందించి నేటి సమాజంలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎస్సైకు హా ్యట్సాఫ్ అని సొసైటీ నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు క్రికెటర్ శ్రీకాంత్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల, పురుగుమందుల దుకాణాల తనిఖీ



**రుద్రవరం, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆలమూరు గ్రామంలో ఎరువుల, పురుగుమందుల దుకాణాలను ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు రాంమోహన్, రుద్రవరం వ్యవసాయ అధికారి నాగేంద్ర ప్రసాద్‌లు మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మాలని అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి షాపుల యజమానులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల స్టాక్ బోర్డు రిజిష్టర్లు, ఈ పుస్తకాలు, ఈపాస్ మిషన్లలోని ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన మందులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. అలాగే ప్రతిరోజు జరిగిన అమ్మాకాలను సాయంత్రంలోపు స్టాక్ రిజిష్టర్‌లో అమ్మకాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దుకాణాదారులు వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి సరైన పరిమాణంలో ఎరువులు ఉన్నాయో లేదో సరిచూసుకొని రైతులకు ఇవ్వాలన్నారు. ఈపాస్ మిషన్‌లో ఉన్న నిల్వలకు తేడా ఉన్నట్లయితే అట్టి రసాయనిక ఎరువులను అమ్మినవెంటనే పాస్ మిషన్‌లో తప్పనిసరిగా నమోదుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, ఆర్‌బికె సిబ్బంది, విలేజ్ హర్టికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పెంచాలి:ఏఐవైఎఫ్.

:-వలసలు నివారించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎకు వినతి పత్రం



**కోసిగి, జనవరి 28, ప్రభాతవార్త:** జిల్లాకు మారుమూల ప్రాంతమైన కోసిగిలో ఉపాధి పనులు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని,అందుకే ఉపాధి హామీ పనులు పెంచి వలసలు నివారించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘం నాయకులుఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్, ఎఐవైఎఫ్ నాయకులు చిన్నలు ఎంఎల్ఎ బాల నాగిరెడ్డికి వినతి పత్రం అందించారు. సోమవారం మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ బాలనాగిరెడ్డిని కలసి వీరు వినతి పత్రం అందించి వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగితో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం వేలసంఖ్యలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు.వలసలు నివారించేందుకు వారికి ఉపాధి పనులు కల్పించి కూలీలకు కనీసం రూ.500లు కూలీ పెంచేలా కృషి చేయాలన్నారు.. ముఖ్యంగా మహిళా విద్యార్థినీయులకు హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో పలు ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు..దీంతో వారు కూడా తమ తల్లిదండ్రులతో కలసి వలస బాట పట్టారని తెలిపారు..ఇక ఎల్ఎల్‌సి కాలువలో కోసిగిలోని పలు కాలనీల నుండి వచ్చే నీరు కలుస్తుండడంతో సమీప గ్రామాలైన సజ్జలగుడ్డం, జంపాపురం, ఐరన్‌గల్, దేవరబెట్ట గ్రామాలప్రజలు ఆ నీటిని సేవించి అనారోగ్యపాలవుతూ ఆసుపత్రులలో చేరుతున్నారన్నారు.ఈ విషయాన్ని సంబందింత ఎంపీడీవో, పంచాయతీకార్యదర్శి, ఈఓపిఆర్‌డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారిలో స్పందన లేదన్నారు..వీటని ్నంటిని వెంటనే పరిష్కారించాలనివారు ఎంఎల్ఎ బాలనాగిరెడ్డికి డిమాండ్ చేసారు..అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ సమావేశంలో ఈ ఉపాధి పనులపై చర్చ జరిగిందని,ఇకపోతే బాలికల హాస్టల్ కోసం ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు..ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొనా ్నరు.

## హైకోర్టు మాజీ జిపి సీనియర్ అడ్వకేట్ రఘువీర్‌ను కలిసిన టిఎం రమేష్ మాదిగ



**తుగ్గలి,జనవరి 28,ప్రభాతవార్త:** అమరావతిలో హైకోర్టు మాజీ జిపి సీనియర్ అడ్వకేట్ రఘువీర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయా శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించకుండ కాలయాపన చేస్తున్నారని, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న పలు శాఖల అధికారులపై హైకోర్టులో రిట్ ఫైల్ చేయించి ప్రజల న్యాయమైన సమస్యలను న్యాయస్థానం ద్వారా రాజ్యాంగబద్ధంగా న్యాయం చేయించాలని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మాజీ జిపి రఘువీర్‌ను కోరడం జరిగిందన్నారు.

## పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..!

**పెద్దకడుబూరు,జనవరి 28,ప్రభాతవార్త:** మండలంలో వివిధ గ్రామాల్లో జరిగే పశువైద్య ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ జోత్స్న అన్నారు. మంగళవారం మండల పరిధిలో పీకలబెట్ట గ్రామంలో పశువైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు టీకాలు వేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులు తమయొక్క పశువులకు నట్టల నివారణ మందులను తాగించాలని అలాగే గర్భకోశ వ్యాధులు సోకిన పశువులకు ప్రథమ చికిత్స చేయించుకోవాలని అలాగే చూడి కట్టిన పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. గొర్రెలకు కూడా నట్టల నివారణ మందులు,షీప్ ఫాక్స్ టీకాలు వేయడం జరుగుతుందని పశువుల పట్ల రైతులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి,గ్రామ టిడిపి నాయకులు,రేషన్ డీలర్ తోవి ఈరన్న,వైసిపి నాయకులు మూలింటి మూకరెడ్డి,పెద్ద హనుమంతు,పశువైద్యసిబ్బంది రాజ్‌కుమార్,శరత్,ఉసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**హొళగుంద,జనవరి 28,ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిధిలోని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కురువ ఈరన్నను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కురువ సంఘం నాయకులు నెరణికి రవి,హెబ్బటం శీను,శంభులింగ,మౌనేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తాలుకలో ఎక్కడ లేని విధంగా ఇలా అత్యంత కిరాతకంగా హత్య చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి హత్యలకు పాల్పడిన నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

:- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**ఆలూరు,జనవరి 28,ప్రభాతవార్త:** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అరికెర గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు శ్రీ మళా సహిత శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయ పున:నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను వారి స్వగృహం నందు కోరగా గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు,యువనేత గుమ్మనూరు ఈశ్వర్‌లు ఆలయ పున:నిర్మాణం కొరకు రూ.20వేలు ఆర్థిక సహాయం అరికెర గ్రామ పెద్దలకు అందచేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాంకి గ్రామ పెద్దలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరికెర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రూ.5లక్షలతో నూతన సిసిరోడ్డు

**హొళగుంద,జనవరి 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో జడ్‌పిటిసి నిధులు రూ.5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ హేసన్,ముద్దప్ప, పంపారెడ్డి, మల్లయ్య,వీరేష్, శివన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి,యువనేత దర్గప్ప,ఎంపిటిసి శివన్న,భద్ర, మర్రిస్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో తాగునీరు,శానిటేషన్,వీధిలైట్లు, డ్రైనేజీ తదితర ఏవైన సమస్య లుంటే సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ముమ్మందు సిసిరోడ్లు రాని కాలనీలలో ప్రపోజల్ పెట్టి పనులు చేపడతామని తెలిపారు.

## యాగంటి దేవస్థానం చైర్మన్ బుచ్చిరెడ్డి రాజీనామా

– దేవస్థానం చైర్మన్ రేసులో బండి మౌళీశ్వరరెడ్డి



**బనగానపల్లె, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి మంగళవారం ఆలయ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. గత ప్రభుత్వంలో వరుసగా రెండు మార్లు దేవస్థానం చైర్మన్‌గా కొనసాగిన తోట బుచ్చిరెడ్డి మొదటిసారి పూర్తికాలం పదవిలో కొనసాగారు. రెండవమారు పదవి బాధ ్యతలు చేపట్టినప్పటికి పూర్తి కాలం పదవిలో కొనసాగలేదు. గత ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చైర్మన్‌గా కొనసాగినప్పటికి దేవస్థానంలో జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. మౌలీశ్వరరెడ్డి దేవస్థానం చైర్మన్ పదవి పై ఆశలు పెట్టుకోవడం రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సైతం ఆయన వైపే మొగ్గు చూపడంతో దేవస్థానంలో జరిగే పలు కార్యక్రమాల్లో బండి మౌలీశ్వరరెడ్డి అనధికారికంగా ఆయా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పలు నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలన ్న ఉద్దేశ్యంతో ఆయా నియోజకవర్గాల నుండి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి కేం ద్ర కార్యాలయానికి పంపాలని ఆదేశాలు జారీ చేయడంతో నామినేటేడ్ పదవుల పై ఆశలు పెట్టుకున్నవారు తమ తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఈ నేపథ ్యంలో యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా పరిశీలనలో ఉన్న బండి మౌళీశ్వరరెడ్డి ముందు వరుసలో ఉన్నారు. అయితే ప్రస్తుత సమయంలో ఆ పదవిలో కొనసాగుతున్న తోట బుచ్చిరెడ్డి మంగళవారం ఆలయ ఈవో బి.చంద్రుడికి స్వచ్ఛందంగా తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీంతో పాలక మండలి రద్దు కావడం ఆ స్థా ్నానికి బండి మౌళీశ్వరరెడ్డి పేరు పంపేందుకు అధికారులకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

## వ్యవసాయ అధికారుల సలహాలతోనే అధిక దిగుబడులు సాధ్యం

– మండల వ్యవసాయాధికారి శివశంకర్

**హాలహర్వి, జనవరి28, ప్రభాతార్త;** వ్యవసాయ అధికారుల సలహాలను రైతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి(ఏఓ) శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో వ్యవసాయ అధికారులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శివశంకర్ మాట్లాడుతూ రైతులు పంట సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని రైతులకు సూచించారు. మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమి సారవంతం తెలుస్తుందన్నారు. పంటలకు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. పంటలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు పంటలబీమా, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకటలక్ష్మి, రాజేంద్ర, విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి

**హాలహర్వి, జనవరి28, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని బాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సంఖ్య, పౌష్టికాహారం వివరాలు తదితర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు, గర్భినీలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. పౌష్టికాహారం పంపిణిలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా 0-6 సంవత్సరాల చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. చిన్నారులు ఆధార్‌కార్డు నమోదు చేసుకునేలా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి అహ్మద్‌అజీజ్, అంగన్‌వాడీ కార్యకర్త సువార్తమ్మ ఉన్నారు.

## రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి ; ఆర్డీఓ

**హాలహర్వి, జనవరి28, ప్రభాతవార్త;** మండలంలో రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని పత్తికండ ఆర్డీఓ భరత్‌నాయక్ అన్నారు. మంగళశారం మండలకేంద్రమైన హాలహర్విలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. సమస్యలపై కార్యాలయంలో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. వ ఉఖ్యంగా రీ సర్వే వేగవంతంగా నిర్వహించాలన్నారు. మండల సర్వేయర్, గ్రామ వార్డు సచివాలయం సర్వేయర్లు రీ సర్వేలో పాల్గొని ప్రతి ఎన్ని ఎకరాలు రీ సర్వే చేశారో ఎప్పటికప్పపడు రిపోర్టు పంపించాలన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నజ్మాభాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, మండల సర్వేయర్ శ్రావణభార్గవి, వీఆర్వోలు లింగప్ప, రాఘువేంద్రస్వామి, ఈరప్ప, రమేష్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆస్థికోసం తండ్రిపై దాడి చేసిన కుమారుడు

**కోవెలకుంట్ల, జనవరి 28,ప్రభాతవార్త:** మండల పరిదిలోని బిజినవేముల గ్రామంలో తనకు సంబందించిన అస్థితిని ఇవ్వలేదనికన్న కుమారుడే తండ్రిపై దాడి చేసిన సంఘటన బిజినవేముల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానాకి చెందిన గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి అతనికి కుమారుడు తలపై బలంగా కొట్టగా తీవ్ర గాయలతో అసుపత్రికి తరలించారు.

## పశువుల ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి - పశువైద్యాధికారి రమేష్‌బాబు



**కొలిమిగుండ్ల, జనవరి28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అబ్దుల్లాపురం, బి ఉప్పలూరు గ్రామంలో పశు వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ పాడి పరి శ్రమకు సంబంధించిన రైతులు పశువుల ఆరోగ ్యం పై ప్రతే ్యక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పశువైద్య శిబిరంలో రెండు గ్రామాలకు చెందిన గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు తదితర పశువులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి పాడి రైతులకు మందులు పంపిణీ చేసినట్లు రమేష్ బాబు తెలిపారు.

## అధికారులకు అవార్డులే ఆనందాన్ని కలిగిస్తాయి

**ఆదోని,జనవరి 28,ప్రభాతవార్త:** అధికారులకు ప్రభుత్వ ఉత్తమ అవార్డులే ఆనందాన్ని కలిగిస్తాయని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వీరభద్రప్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ అధికారులుగా కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ అధికారులుగా అవార్డు పొందిన అధికారులను ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఈఓఆర్‌డి జనార్థన్,మాజీ ఎంపిపి బడాయి పంపాపతి,సచివాలయ పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది సన్మానించారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కార మార్గంలో నడవడంతో వారికి ఉత్తమ అవార్డు రావడం జరిగిందని అలాగే మున్ముందు మరిన్ని అవార్డులు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ అభి,సచివాలయ పంచాయతీ కార్యదర్శులు విరుపాపురం సర్పంచ్ ప్రహ్లాద్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులను గుర్తించండి

:- ఎంపిడిఓ అల్లాబకాష్

**చిప్పగిరి,జనవరి 28,ప్రభాతవార్త:** గ్రామాలలో అభివృద్ధి పనులకు సంబంధించి పనులను గుర్తించాలని ఎంపిడిఓ అల్లాబకాష్ సూచించారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓఆర్‌డి బాలన్న అధ్యక్షతన పంచాయతీరాజ్,ఆర్‌డబుల ్యఎస్ జేఈలు సోమప్ప,మల్లికార్జునరెడ్డిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిప్పగిరి మండలాన్ని వెనుకబడిన మండలంలో భాగంగా ఆస్పరేషన్ బ్లాక్ కింద్ ఎంపిక చేసి రూ.1కోటి50లక్షల నిధులను కేటాయిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో డ్రైనేజీలు,పారిశుద్ధ్యం, మంచినీటి పైప్‌లైన్లు,వాటర్ ఫిల్టర్లు ముఖ్యమైన వాటికి పనులను గుర్తించి వాటికి ఎస్టిమేషన్లను తయారు చేసి త్వరగా నివేదికలు ఇవ్వాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్‌కు పంపి పనులు ప్రారంభిం చుటకు ప్రతిఒక్కరు పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం వీడి బాధ్యతతో పనిచేసి అభివృద్ధికి నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, కార్యదర్శులు సురేంద్రనాథ్, నరసింహ నాయక్,సుధీర్,ప్రమీలతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కర్నూలు రీజనల్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగ నాయక్

**ఆలూరు రూరల్, జనవరి28, ప్రభాతవార్త:** ఆలూరులో ఉన్న తపాల శాఖ కారా ్యలయాన్ని కర్నూలు రీజనల్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. అలాగే సిబ్బందితో నాగ నాయక్ మాట్లాడుతూ తపాల శాఖలో అమలవుతున్న పథకాలు అమలు పై అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే సబ్‌పోస్టాఫీస్‌లోని పొదుపు ఖాతాలను, ఐపీపీబీ ఖాతాలను పరిశీలించి పీఎల్ఈ మరియు ఆర్పీఎల్ఐ బీమా పాలసీల గురించి ప్రచారంచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకాల ఉపయోగాలు ప్రజలకు వివరంగా తెలిపి పాలసీలు చేయించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార ్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ హరికృష్ణ, సుధాకర్‌లతోపాటు పోస్ట్‌మాస్టర్ నాగరాజు, తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.5లక్షలు అందజేసిన మంత్రి నాదెండ్ల మనోహర్



**బనగానపల్లె, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మన్నెల సురేష్ ప్రమాదవశాత్తూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భాస్కర్ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న మన్నెల సురేష్ కుటుంబ సభ ్యలను పరామర్శించి ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పార్టీ తరుపున ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామని చెప్పి పార్టీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. క్రియాశీలక సభ ్యత్వం ఉన్న ఎవరైనా ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షలు ఇచ్చే విధంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళా ్యణ్ ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తూ మరణించి మన్నెల సురేష్ తల్లి మన్నెల సువర్ణకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని వారికి ఏ సమస్య ఉన్నా స్థానిక జనసేన పార్టీ నాయకులు భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లమని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింత సురేష్, బనగానపల్లె పీవోసీ సురేష్ బాబు, నియోజకవర్గ నాయకుడు పృథ్వీ, పెద్దయ్య, అజిత్‌రెడ్డి, జనార్ధన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించండి




**చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి**

**నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధిః** శిల్పా మహిళా సహకార్ బ్యాంకు నుండి రుణాలు పొందిన వారు పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని శిల్పా మహిళా బ్యాంకు చైర్ పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శిల్పాసేవా సమితి కార్యాలయంలో 176 మంది మహిళలకు 25 లక్షల 63 వేల రూపాయల రుణాలను చైర్‌పర్సన్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా శిల్పా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళా సహకార్ బ్యాంకు నిర్వహిస్తు పేదింటి మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళా సాధికారతకు చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ శిల్పా మహిళా సహకార్ బ్యాంకు యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారని గుర్తుచేశారు. రుణాలు పొందిన మహిళలు పరస్పర సహకారం అందిపుచ్చుకొని సకాలంలో రుణాలు తిరిగి చెల్లించి ఆర్థిక అభివృద్దిని సాధించాలని భవిష్యత్తులో మరింత మందికి రుణాలను అందించేందుకు సంస్థ ముందుకు తీసుకెళ్లడానికి సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో శిల్పామహిళా బ్యాంకు డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు



**కొత్తపల్లె, జనవరి 28, ప్రభాతవార్తః** రబీ సీజన్‌లో వేసిన మినుము, కంది పంటలకు రైతులు సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రబీ సీజన్‌లో పంట నమోదు జరిగిన రైతు పొలాలను సూపర్ చెక్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది, మినుపంటలో దోమ నివారణకు పొలంలో అక్కడక్కడ ఎకరానికి 20 నుంచి 25 జిగురుపూసిన పసుపురంగు అట్టల ఉంచినట్లయితే తెల్లదోమ ఉధృతి అంచన వేయవచ్చన్నారు. రబీ సీజన్‌లో పంటలు వేసిన ప్రతిరైతు సేవా కేంద్రంలో పంటను నమోదుచేసుకొని ఈకేవైసి చేయించుకోవాలన్నారు. ఖరీఫ్‌లో పంట సాగుచేసిన రైతులందరు ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలుకు ముందస్తు నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం పశువైద్యాధికారి డా.ఆశోక్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 30 వరకు జరిగే ఉచిత పశువైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల్లో వచ్చే అనేక రకాల వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మహమ్మద్ షఫీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామిలను అమలుచేస్తున్నాం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 28, ప్రభాతవార్తః** ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామిలను అమలుచేస్తున్నామని ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగంద్ర అన్నారు. వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మేనిఫెస్టోలో పెట్టాలని కోరగా నాడు లోకేష్ చంద్రబాబు నాయుడును, పవన్ కళ్యాణ్‌ను ఒప్పించి మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టడం జరిగిందన్నారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతిసంవత్సరం మాఘ శుద్ధ విదియ తిథి నాడు నిర్వహించాలని జీవో నం.181ని విడుదల చేయడం జరిగిందనా న్నరు. ఆర్యవైశ్యులు స్వేచ్ఛాగా వ్యాపారం చేసుకునే పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు అధికారంలోకి రాగానే అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారని ఈ నిర్ణయాన్ని ఆర్యవైశ్యులందరు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.

## తెలుగుగంగ జలాశయం..బోరుబావులు రీచార్జ్.. బీడు భూములు సైతం సాగుభూములుగా

**వెలుగోడు, జనవరి 28, ప్రభాతవార్తః** వెలుగోడులో తెలుగుగంగ జలాశయం ఉండడంతో పొలాల్లోని బోరుబావులు, బావులు ఎప్పటికప్పుడు రీచార్జ్ కావడంతో బీడు భూములు సైతం సాగుభూములుగా మారాయని ఏవో పవన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మాదవ గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలంలో రబీ వరి పంటకు సాధారణ విస్తీర్ణం 4336 ఎకరాలు ఉండగా ఇప్పటికి 6155 ఎకరాల్లో సాగుచేయడం జరిగిందన్నారు. రైతులు వరిసాగుపైనే దృష్టిపెట్టడంతో గ్రామాల్లో ఎటుచూసిన పచ్చని వరిపంట పొలాలు కనుచూపు మేరలో కనిపిస్తున్నాయన్నారు. సాధారణ విస్తీర్ణం మించి వరి పంటను సాగుచేస్తున్నారన్నారు. మండలంలో నీరు పుష్కలంగా ఉండడంతో బావులు, బోరు బావులు, ఎప్పటికప్పుడు రీచార్జ్ అవడంతో రైతులు వరిపంట పైనే ఎక్కువ మక్కువ చూపుతున్నారన్నారు. ఇందుకు నిదర్శనం 755 ఎకరాల బీడు భూములు కూడ వెలుగోడు, గుంతకందాల, బోయరేవుల, మోత్కూరులో ఉండగా రైతులు వాటిని సాగులోకి తీసుకువచ్చి వరి మొక్కజొన్న పంటలు సాగుచేస్తు బీడు భూములు కూడ వ్యవసాయభూములు చేయడం ఎంతో మంచి శుభశూచకం అన్నారు. కావునా రైతులు తమ పొలాలను భూ పరీక్షలు చేయించుకొని దానికనుగుణంగా పంటలు సాగుచేస్తు రసాయనిక రహిత పంటలను దిగుబడిచేసి ప్రజాప్రమాణాలను పెంచాలన్నారు. వ్యవసాయ సిబ్బంది అన్ని సమయాల్లో రైతులకు అందుబాటులో ఉంటు సూచనలు సలహాలు ఇస్తు రైతుల అభివృద్ధి తోడ్పడతామన్నారు.

## వలస వెళ్ళిన విధ్యార్థుల జాబితా తయారుచేయండి

**:-మండల విద్యాధికారి మొయినుద్దీన్**

**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలస వెళ్ళిన విధ్యార్థుల జాబితా తయారుచేయాలని మండల విద్యాధికారి మొయినుద్దీన్ హెచ్ఎంలకు ఆదేశించారు.మంగళవారం మంత్రాలయంలో మండలంలోని అన్ని పాఠశాలలహెచ్ఎంలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడ ంతో అనేకమందిది విద్యార్థులు వివిధ సుదూర ప్రాంతాలకు వలస వెళ్ళినట్లు తెలిపారు.వలస వెళ్ళిన విద్యార్థుల జాబితా తయారుచేసి మాకుఇస్తే సీజనల్ హాస్టల్స్ ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.అదేవిధంగా ఎక్కువరోజులు పాఠశాలకు రాకుండా ఉన్న విద్యార్థుల జాబితా కూడా తయారుచేయాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు.

## పుల్లాపురంలో పొలం పిలుస్తుంది..!

**దేవనకొండ, జనవరి 28, ప్రభాతవార్త:** మండల వ్యవసాయా ధికారి సిహెచ్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని పుల్లాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ సురేష్‌బాబు మాట్లాడుతూ వేరుశనగ పంటలను పరిశీలిం చడం జరిగిందని 30రోజులప్పుడు జిప్సం ఎకరాకు నాలుగు బస్తాలు(50కేజీలు) చొప్పున వేయాలన్నారు. దీనివల్ల ఊడలు బాగా అభివృద్ధి చెందుతాయని నేల కూడా మెత్తబడుతుందని అందువలన ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రంగన్న,విఏఏ సలీం,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

**తుగ్గలి, జనవరి 28, ప్రభాతవార్త:** అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుం దని ఆ పార్టీ నాయకులు జొన్నగిరి బాలన్న,సర్పంచ్ ఓబులేసు, బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ యాదవ్,విద్యాకమిటీ చైర్మన్ రవి,లక్ష్మణ్ స్వామిలు అన్నారు. ఈ సందర్భంగా వారు విలే కర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అభివృద్ధి ఊసేలేకుండ పాలన ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా పట్టం కట్టార న్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖలను ముఖ్యమంత్రి ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ పాలన వేగవంతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు,హోటల్ మల్లీ,బలరాముడుతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

## సి.సి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేసిన సర్పంచ్

**కోడుమూరు, జనవరి 28, ప్రభాతవార్త ః** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలని నుంచి అల్బీసోలా స్కూల్ వరకు చేపట్టుతున్న సి.సి రోడ్డు నిర్మాణాలకు మంగ ళవారం సర్పంచ్ బొమ్మసాని భాగ్యరత్న భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ కె.యి రాంబాబు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.మధుసూదన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, పంచాయతీ వార్డు సభ్యులు డాక్టర మౌళీ,రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన్న రోడ్లు అధికారులకు పట్టవా..!



**ఆస్పరి, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలో అన్ని గ్రామాల్లో రోడ్డు అద్వాన్నంగా ఉన్నా ఆర్అండ్‌బి అధికారులకు పట్టవా అని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య ప్రశ్నించారు. మంగళవారం మండల పరిధిలోని కైరుప్పల నుండి కలపరి,బైలు పత్తికొండ,గాలిపెంట గ్రామాల మీదుగా ఆదోనికి రోడ్డును వేయాలని రోడ్డుపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైరుప్పల,కల్లపరి,బైలు పత్తికొండ, గార్లపెంట ప్రజలు తారు రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఓట్లు అడగడానికి వస్తారు తప్ప ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారన్నారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే రోడ్డు పనులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి విరుపాక్షి,సహాయ కార్యదర్శి రాజశేఖర్,సిపిఐ సీనియర్ నాయకులు సుంకన్న,తిక్కయ్య, దేవేంద్ర,బడేసాబ్, మల్లన్న,వెంకటేష్, హనుమంతు,శరనప్ప, రామాం జనేయులు, రంగప్ప,కార్యదర్శి వీరేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక

**మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సోదరులు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వైసిపి కార్యకర్తలు మంగళవారం టిడిపి పార్టీలో చేరారు.మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు భీమన్న, ఆంజినయ్య, హనుమంతు, రాముడు, దుళ్ళయ్య, పూలరా ముదు, ఆలిభాష,వీరేష్,హరి, రాజశేఖర్, రామలిం గయ్యతో పాటు సుమారు 30 కుటుంబాలు బిసిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అధ్యక్షతన టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వీరికి శ్రీనివాస్‌రెడ్డి,మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్‌లు టిడిపి కండువలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.సిఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విజయరామిరెడ్డి, పవన్‌కుమార్, వట్టెప్ప నరసింహులు, సాయి కుమార్,సల్మాన్‌రాజు,యోబు, సుంకప్ప, డీలర్ లక్ష్మణ్ణ,నవకోటి నారాయణ,నరాసరెడ్డి, నరసిం హులు,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్షణ కల్పించలేని ఎస్ఆర్ కళాశాల గుర్తింపును రద్దుచేయాలి

**-ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఏఐఎస్ఎఫ్**

**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్తః** నగర శివారులో ఉన్న ఎస్ఆర్ కళాశాల విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటం అడుతుందని ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులు ఆరోపిస్తు ఆర్ఐఓ గురువయ్యశెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ, అలివేలమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఒక విద్యార్థినికి చేతికి కత్తితో పొడిచి జుట్టు కత్తిరించి కుద్రపూజలు చేసి విద్యార్థిని ఫోటోపై నిన్నుచంపుతామని రాశారన్నారు. విద్యార్థి తనకు జరిగిన సంఘటన యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతూ డబ్బులు ఇస్తాం వైద్యం చేయించుకోమని మాట్లాడడం సరైంది కాదన్నారు. నిన్న సాయంత్రం నుండి ఈసంఘటనపై విచారణ చేస్తున్న ఆర్ఐఓ పేరుకుమాత్రమే విచారణ కానీ కళాశాల యాజమాన్యానికి పూర్తిగా లొంగిపోయి విచారణ నీరుగారుస్తున్నారన్నారు. గతంలో కూడ ఎస్ఆర్ భాయ్స్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే ఇదే ఆర్ఐఓ విచారణ పేరుతో కాలయాపన చేశారు తప్ప ఆ కళాశాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని ఎస్ఆర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాలను సీజ్ చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్యామల, సుజాత, జయమ్మ, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి అధికారికంగా నిర్వహించాలి

**జూపాడుబంగ్లా, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణాలో మాదిరిగానే ఆంధ్రరాష్ట్రంలో కూడా శ్రీమతి చాకలి ఐలమ్మ జయంతి మరియు వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి సంవత్సరం అయిన సందర్భంగా రజక సంఘం నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించి రజకులకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని కోరారు. రజకులకు కావలసిన కనీస వసతులు దోభీగాట్లు నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా గ్రామ సర్పంచ్ మొట్ట బాలయ్య, మాజీ సర్పంచ్ నాగరత్నం,రాష్ట్ర రజక సంక్షేమ సంఘం నాయకులు బస్తిపాటి మౌలాలి,నంద్యాల జిల్లా రజక వృత్తిదారుల సంఘం కన్వీనర్ చందా వెంకటేశ్వర్లు, ముస్లీం మైనార్టీ నాయకులు సైదులు, గోరే సాహెబ్, ఎర్రన్న, వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు,.

## రిజర్వేషన్ల మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల

**నందికొట్కూరు, జనవరి28, ప్రభాతవార్త:** నంది కొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శఖ స్టేషన్ పరిధిలో నంద్యాల జిల్లా కలెక్టర్ వారి గజిట్ 46, 27.01.2025 మేరకు ఈడిగ, గౌడ, గౌడు, కులస్తులకు రిజర్వేషన్ ద్వారా కేటాయించిన మూడు మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల అయిందని ఎక్సైజ్‌శాఖ ఎస్పై జఫరుల్లా తెలిపారు. మంగళ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నంది కొట్కూరు మున్సిపాల్టి షాపు (ఈడిగ), జూపా దుబంగ్లా మండలం షాపు(ఈడుగ), పగిడ్యాల మండలం షాపు(గౌడ) కులస్తులకు కేటాయించినట్లుగా ఆయన తెలిపారు. పైన తెలిపిన షాపులకు దరఖాస్తు చేయదలచిన వరు తహసీల్దార్ చే కులధృవీకరణ పత్రమును దరఖాస్తుతో పాటు జతచేయాలని, దరఖాస్తులు 28.01.2025 నుండి 05.01.2025 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని, ఆసక్తి కలిగిన వారు నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖలో ఏర్పాటు చేసిన కౌంటర్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని ఆయన తెలిపారు. దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ నంద్యాల వారి పేరున తీయవలసిఇ ఉంటుందని ఎస్సై తెలిపారు.

## సుప్రీం తీర్పు వచ్చినా అమలు చేయడంలో జాప్యం తగదు : ఎంఆర్‌పిఎస్ నాయకుడు కెవి.రమణ మాదిగ

**నందికొట్కూరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు వచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ తీర్పును అమలు చేయడంలో జాప్యం తగదని ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు కెవి.రమణ మాదిగ అన్నారు. మంగళవారం నందికొట్కూరులో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు పగడం నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో రమణ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అధ్వర్యంలో సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందన్నారు. ఈ తీర్పు ఎన్నో యేళ్ల మాదిగల కలను సాకారం చేసిందన్నారు. అయితే 'దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని' చందంగా తీర్పు వచ్చి నాలుగు నెలలవుతున్నా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణను తీర్పు అనుసరించి అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడం బాధాకరమన్నారు. దీంతో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో లక్షల డప్పులు.. వేల గొంతుల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగకు ఉందన్నారు. లక్షల డప్పులు కార్యక్రమానికి రెండు రాష్ట్రాల్లోని మాదిగల కుటుంబాల నుంచి ఒకరు చొప్పున వచ్చి లక్షల డప్పులతో మాదిగల న్యాయమైన డిమాండ్ అంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు విన్పించేలా గళం విప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రేమరాజు మాదిగ, విజ్జి మాదిగ, రామకృష్ణ, బొల్లవరం రాముడు, మహేష్, నాగేశ్వరరావు, బొల్లెద్దుల ఏసన్న, అశోక్, సగ్గేల వెంకటేశ్వర్లు, శంకర్, జంగం సూరి, నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటిని ఉన్నత ప్రమాణాలతో నిర్మిస్తాం

**కర్నూలు విద్య, జనవరి 28, ప్రభాతవార్తః** కర్నూలు ఉర్దూ యూనివర్శిటిని ఉన్నత ప్రమాణాలతో నిర్మాణం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ అఫైర్స్ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ అన్నారు. మంగళవారం డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటిని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి గత ప్రభుత్వంలో యూనివర్శిటికి ఒర్వకల్లులో 114 ఎకరాలు కేటాయించి నిర్మాణం నిమిత్తం నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. 30 శాతం పనులు జరిగాయి కానీ ఐదు సంవత్సరాలు నిధులు విడుదల చేయకపోవడం వల్ల పనులు అగిపోయాన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూనివర్శిటిని ఒక మంచి సంకల్పంతో ప్రారంభించారని గతప్రభుత్వం యూనివర్శిటి అభివృద్ధికి నోచుకోకుండా చేసిందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో, సిబ్బందితో ముఖాముఖీ నిర్వహించి వారి నుండి సమాచారాన్ని సేకరించారు. ఈసందర్భంగా విద్యార్థులు షరీఫ్‌కు యూనివర్శిటి నందు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, లైబ్రరి నందు విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు ఇంకా అవసరముందని, క్యాంటిన్ బాగా ఉండేవిధంగా . విద్యార్థుల సమస్యలకు వైస్ ఛాన్సులర్ షావలి ఖాన్ సమాధానమిస్తు ఈప్రైవేట్ బాడుగ భవనంలో విద్యార్థుల కొరకు ఏడు గదులను హాస్టల్ వసతిగా ఏర్పాటు చేశామని ఒక గదిని క్యాంటిన్‌గా మార్చామని దాతల సహాయంతో లైబ్రరీకి అవసరమైనవి ఏర్పాటు చేశామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ముస్లీం మైనార్టీ జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ డా.అబ్దుల్ హాక్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. కర్నూలుకు వచ్చిన ప్రభుత్వ సలహాదారుడు (మైనార్టీ అఫైర్స్)మహమ్మద్ అహ్మద్ షరీఫ్ యూనివర్శిటిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఫ్యాకల్టీ గురించి ఉన్న సమస్యలను తెలియజేశారన్నారు. మే నెలలో యూనివర్శిటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 18 కోట్ల విడుదల చేశారని అందులో కోటి రూపాయలు మాత్రమే ఖర్చుచేయడం జరిగిందని అనంతరం వచ్చిన ప్రభుత్వం ఈ యూనివర్శిటికి సబంధించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఐదు సంవత్సరాల్లో యూనివర్శిటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## 7 మద్యం సీసాలు స్వాధీనం

**కొత్తపల్లె, జనవరి 28, ప్రభాతవార్తః** మండల పరిధిలోని జెడ్డువారి పల్లె గ్రామంలో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతుండగా 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు కొత్తపల్లె ఏఎస్ఐ వి వెంకటరామ నాయక్ మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారంతో మండల పరిధిలోని జెడ్డువారి పల్లె గ్రామానికిచెందిన కొండం పక్కీరాజు అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతుండగా 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

## ఉపాధిపనులలో పురోగతిలేకుంటే సిబ్బందిపై చర్యలు - ఎపిడి అన్వరాబేగం



**పగిడ్యాల, జవనరి 28, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిపనులలో పురోగతిలేకుంటే సంబందిత ఫీల్డుఅస్టింట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లపై చర్యలు తప్పవనీ ఎపిడి అన్వరాబేగం హెచ్చరించారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మధాహ్నాం ఎపిఓ మద్దిలేటి అధ్యక్షతన మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనులపై ఎపిడి అన్వరాబేగం ఫీల్డు అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఎపిడి మాట్లాడుతూ జాబ్‌కార్డుకలిగినవారికి 100రోజులు పనిపూర్తిచేయించాలనీ, శ్రమశక్తిగ్రూపులు ఏర్పాటు చేయాలనీ గోకులం షెడ్లు సకాలంలో పూర్తిచేయించాలన్నారు. లేబర్ రిపోర్టు, గడ్డిపెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలగు పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. పైన తెలిపిన అంశాలపై పురోగతిలేనిచో ఫీట్డు అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లపై చర్యలు తప్పవనీ ఎపిడి అన్వరాబేగం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, ఈసీ అశోక్, ఫీల్డు అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## నల్లచెలిమిలలో కందిపంట కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దేవనకొండ, జనవరి 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లచెలిమిల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం కంది పంట కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కంది పంట మద్దతు ధర రూ.7550లు నిర్ణయించినట్లు తెలిపారు. తేమశాతం 12శాతం లోపల ఉండాలని మండలంలోని రైతులందరు ఈ కనీస మద్దతు ధరను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రంగన్న,అబ్దుల్ సలాం,విఏఏ సంపత్,గ్రామ సర్పంచ్ సవారమ్మ,డిసిఎంఎస్ మేనేజర్ రామకృష్ణ,గ్రామ పెద్దలు నర్సోజి,బాలకృష్ణ, నరసింహుడు, ఉచ్చీరప్ప,రైతులు పాల్గొన్నారు.

## షాధిఖానా నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్

**నందికొట్కూరు, జనవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆత్మకూరు రహదారిలో గల ఉర్దూ ఘర్ కం షాధిఖానా పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. రూ.1.32 కోట్ల నిధులతో నిర్మిస్తున్న షాధిఖానాను వేగవంతంగా నాణ్యతతో వెంటనే పూర్తి చేయాలని, అలాగే అఫ్‌స్టేర్ నిర్మానానికి సంభంధించి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని మున్సిపల్ డిఈఈ నాసిర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ దినేష్‌కుమార్, కౌన్సిలర్ లాలువరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దూడల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు- డాక్టర్ పావనిరెడ్డి

**జూపాడుబంగ్లా, జనవరి 28, ప్రభాతవార్త :** నేటి మేలు జాతి దూడలే రేపటి పాడి పశువులని, పాడి రైతులు దూడల పెంపకంలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని పశువైద్యధికారి డాక్టర్ పావని రెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలోని గొర్రెల విస్తరణ కేంద్రం ఆవరణలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి ప్రార ంభితంచారు. ఈ సందర్భంగా దూడలకు నట్టల నివారణ మందులు త్రాపారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ పాడి రైతు రోజువారీ పనుల మూలంగా దూడల పెంపకంలో వారికి తెలియకుండానే పునరుత్పత్తి పరంగా, ఆర్థిక పరంగా వెనుకబడుతున్నారన్నారు. దూడలను సరిగ్గా పోషించకపోవటం, ముఖ్యంగా లేగ దూడలు బలహీనగా ఉండి తక్కువ బరువును కలిగి ఉంటాయన్నారు. దీంతో అవి త్వరగా యుక్త వయస్సు కు రావని, తద్వారా ఎదకు సరైన సమయంలో వచ్చే అవకాశాలు లేవన్నారు. సరైన ఫోషణ మరియు యాజమాన్య పద్దతులు లేని మగదూడలు యుక్త వయసుకు వచ్చాక నాణ్యమైన వీర్యాన్ని ఇవ్వవన్నారు. శరీర బరువు, సౌష్టవం కూడా సరిగ్గా ఉండక మార్కెట్‌లో మంచి ధర పలకదన్నారు. కాబట్టి రైతాంగం దూడలను పెంచటంలో మెలుకువలను తెలుసుకుని ఆచరిస్తే మంచి లాభాలు పొందవచ్చన్నారు. దూడలు పుట్టగానే ముక్కు రంధ్రాలను, నోటిని, చెవులను శుభ్రం చేయాలన్నారు.ముక్కు రంధ్రాలకు ఉన్న మ్యూకస్‌ను శుభ్రం చేసి శ్వాస సరిగ్గా తీసుకునేట్టు చూసుకోవాలన్నారు. పొడి గుడ్డతో దూడ శరీరాన్ని శుభ్రం చేసి గోనె సంచిలో పడుకోబెట్టాలన్నారు. శుభ్రం చేసిన బొడ్డు నరం బొడ్డు కింద నుండి 2 అంగుళాలు వదిలి శుభ్రమైన తాడుతో కట్టి కత్తించాలన్నారు. పై పద్దతులను పాటించకపోవటం వల్ల బొడ్డు నుండి సూక్ష్మజీవులు దూడ శరీరంలోకి వెళ్లి బొడ్డు రోగాన్ని కలుగజేస్తాయన్నారు. దూడ పుట్టిన 30 నిమిషాలలో ముర్రపాలు త్రాగించాలన్నారు. దూడలకు వాటి శరీర బరువులో 10 శాతం చొపున రోజుకు మూడు పాలు త్రాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుగణాధికారులు రామ లక్ష్మమ్మ, భరత్, ఏహెచ్ నిరీష తదితరులు పాల్గొన్నారు.

## 30న తంగరడోనలో అంతర్‌రాష్ట్ర భజన పోటీలు

**ఆస్పరి, జనవరి 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీశ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల ఆరాధన ఉత్సవాన్ని పురస్కరించుకుని అంతర్‌రాష్ట్ర(రెండు తెలుగు రాష్ట్రాల)భజన పోటీలను ఈ నెల 30వ తేదీన రాత్రి నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి,గ్రామ పెద్దలు,భజన బృందం తెలిపారు. ఈ భజన పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25వేలు,2వ బహుమతి రూ.20వేలు,3వ బహుమతి రూ.15వేలు,4వ బహుమతి రూ.11వేలు,5వ బహుమతి రూ.10వేలు,6వ బహుమతి రూ.9వేలు,7వ బహుమతి రూ.8వేలు,8వ బహుమతి రూ.6వేలు,9వ బహుమతి రూ.5వేలు,10వ బహుమతి రూ.3వేలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ భజన పోటీలలో పాల్గొనే వారు 30వ తేదీ రూ.400లు ఎంట్రీఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9849281708,9000371857ను సంప్రదించాలన్నారు.

## కర్ణాటక మద్యాన్ని తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

**- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్**

**ఆదోనిలీగల్, జనవరి28, ప్రభాతవార్త;** అక్రమంగా ఎవరైనా కర్ణాటక మద్యాన్ని తరలిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. గ్రామానికి చెందిన కురువ రాము, మెహబూబ్‌బాషా ఇంటి ఆవరణలో స్టాక్ పాయింట్లు నిల్వ ఉంచిన ఏడు బాక్సుల కర్ణాటక మద్యాన్ని (672 టెట్రా ప్యాకెట్లు) స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**ఆదోనిలీగల్, జనవరి28, ప్రభాతవార్త;** పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం వాసవీమాత ఆత్మార్పణం దినోత్సవం భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య కులస్థులు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరిదేవికి 108 చీరలతో అలంకరించారు. అలాగే 108 మంది భక్తులతో తొమ్మిదిసార్లు మణిదీప వర్ణన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వాసవీమాలధారణ భక్తులతో భజన, అష్టోత్తర పారాయణం పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి, తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, ట్రెజరర్ శ్రీనివాసులు, మహిళ మండలి అధ్యక్షురాలు త్రివేణి, సెక్రటరీ సంగీత, ట్రెజరర్ హిమబిందు, సభ్యులు పాల్గొన్నారు.

## 4న సర్వసభ్య సమావేశం

**తుగ్గలి, జనవరి 28, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 4న (మంగళవారం) మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి ఎర్రనాగప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ విశ్వమోహన్ తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులందరు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

## చెన్నంపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**అవుకు, జనవరి28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్టర్ అనగా రైతు నమోదు చేసుకుని రైతు వివరాలన్ని ఆన్‌లైన్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసి పారదర్శకత పెంచడానికి దేశ వ్యాప్తంగా చేపట్టిన ఈ ఫార్మర్ రిజిస్టర్ మన రాష్ట్రంలో ఈనెల 26వ తేది నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అయి 14 అంకెల విశిష్టత గుర్తింపు సంఖ్యను పొందాలని ఈ గుర్తింపు సంఖ్య ద్వారా రాబోయే కాలంలో అనేక పథకాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలు అమలు చేయబోతున్నారని తెలిపారు. ఇప్పటికే దీనికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల్లో మరియు గ్రామ రెవెన్యూ అధికారులకు లాగిన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావునా రైతులందరూ ఆధార్ కార్డు, పొలం 1బి, రిజిస్టర్ అయిన మొబైల్ నంబర్‌తో గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలి-డిఎంఓ డాక్టర్.నూకరాజు

**వెల్దుర్తి, జనవరి28, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్.నూకరాజు అన్నారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని అంబేద్కర్ గురుకులం పాఠశాలను మంగళవారం డిఎంఓ డాక్టర్.నూకరాజు ఆకస్మిక తనిఖీ చేశారు.పరిసరాలను,కాలువను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,పాఠశాల యాజమాన్యానికి సూచించారు. పాఠశాలలకు వెళ్లి వారి ఆరోగ్యంపై వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఆరా తీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.డెంగ్యూ జ్వరంతో వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్న అంబేద్కర్ గురుకులం పాఠశాలలో చదివే 5వ తరగతి విద్యార్థిని రాణిని వైద్యశాలకు వెళ్లి మాట్లాడి ఆరోగ్య వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి : జిల్లా కలెక్టర్

**: ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్**
**: మార్చి 01వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు**



**కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 10వ తేది వరకు 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి 1వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబధిత అధికారులను ఆదే శించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు జరగనున్నాయని, 91 పరీక్షా కేంద్రాల్లో 15194మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేది నుండి మార్చి 20వ తేది వరకు 69 సెంటర్లలో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22227) మంది విద్యార్థులు హాజరు అవుతున్నారన్నారు.. ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నా పత్రాల భద్రతకు ఆర్మ్డ్ గార్డ్స్ ఏర్పాటు తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియామకం చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే వరకు పోలీసు ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఎగ్జామినేషన్ హాల్ లో త్రాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు.. పరీక్ష కేంద్రాల్లో సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద పరిశుభ్రత ఉండేలా మున్సిపల్ కమీషనర్, డిపిఓ చర్యలు తీసుకోవాలన్నారు.. ఫస్ట్ ఎయిడ్ కిట్స్, అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని డీఎంఎచ్ వో ను ఆదేశించారు.. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు. 8 పరీక్ష కేంద్రాల వద్ద బస్సు సౌకర్యం అవసరం ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ బి.కె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిఎస్పీ బాబుప్రసాద్, ఆర్ఐఓ గురవయ్య శెట్టి, డివిఓ పరమేశ్వర్ రెడ్డి, పరీక్షల స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, ఎస్ఎస్ఎ పిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎస్ఎస్ఈ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రభుషణం విద్యుత్, వైద్య, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ తో.. ఎమ్మెల్యే బుడ్డా భేటీ

**: నియోజవర్గ అభివృద్ధి పనులు సమస్యలపై వినతి**
**: విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి**



**ఆత్మకూరు, జనవరి 28 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు వాటి నిధుల మంజూరు కొరకు చర్చించారు. దీనిపై స్పందించిన మంత్రి నారా లోకేష్ శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్ 20 లో ఉండడం పట్ల ఎమ్మెల్యే బుడ్డాను మంత్రి నారా లోకేష్ అభినందించారు. అలాగే నియోజవర్గంలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన బన్నూరు రామలింగారెడ్డి మంత్రి లోకేష్ కు పుష్పగుచ్చం అందజేసి.. తనకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టకు విరాళం

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం కురుకుంద గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి తనవంతుగా రూ.25వేలు విరాళం అందించినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం బుసినే విరుపాక్షి స్వగృహంలో కురుకుంద గ్రామప్రజలు,పెద్దలు వచ్చి సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్యే విరుపాక్షి తనవంతుగా రూ.25వేలు విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో కురుకుంద గ్రామప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు,బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పక పాటించాలి

**: సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని,జనవరి 28,ప్రభాతవార్త**

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధణాపురం గ్రామంలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకున్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు నాలా యాక్ట్ ప్రకారం ఐదుశాతం రుసుం చెల్లించి ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ గుండాల నాయక్,విఆర్ఓ రాజశేఖర్‌గౌడ్,విలేజ్ సర్వేయర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం

**- ఏపీ శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్**



**నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ చైర్మన్, మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు ఎంఎ షరీఫ్ పర్యనటలో భాగంగా టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆద్వర్యంలో మంగళవారం టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్)నందు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో బూత్ ఇంచార్జ్జీలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా ఎంఎ శరీఫ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కృషిచేసిన ప్రతిఒక్కరికి రుణపడి ఉంటామని వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని బౌతికదాడులు చేసిన తట్టుకొని టిడిపికి అండగా నిలబడి పార్టీకి గెలిపించారన్నారు. అనంతరం ఇమాములు, మౌజోన్‌ల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్జీలు, అభిమానులు, ముస్లీం మైనార్టీ నాయకులు, మతపెద్దలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ కృష్ణారెడ్డి సస్పెండ్..!

**- రేషన్ బియ్యం సచివాలయానికి తరలింపు : తహశీల్దార్ శ్రీనాథ్**



**పెద్దకడుబూరు,జనవరి 28,ప్రభాతవార్త**

మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో రేషన్‌షాపు నెంబర్-13 డీలర్‌గా ఉన్న కృష్ణారెడ్డిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు మండల తహశీల్దార్ శ్రీనాథ్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఇటీవల సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ మహేష్,ఆర్ఐ జర్మియలు కృష్ణారెడ్డి రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి 2క్వింటాళ్ల బియ్యం,30కేజీల చక్కెర వ్యత్యాసం రావడంతో డీలర్‌పై కేసు నమోదు చేసి రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించారన్నారు. వారి ఆదేశాల మేరకు కృష్ణారెడ్డిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఆర్ఐ జర్మియ సమక్షంలో గ్రామ సచివాలయానికి తరలించామని వాటిని ప్రజలకు ఎలా పంపిణీ చేయాలనే దాని విషయమై ఈ నెల 31న నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలంలో రేషన్ డీలర్లు నిత్యావసర సరుకులను వందశాతం ప్రజలకు అందించాలన్నారు.

# అధికారులారా రాజకీయం చేయకండీ

**- నిష్పాక్షపాతంగా ప్రజలకు సేవలు అందించండి..**
**- మండల మీట్‌లో అధికారులపై మండిపడ్డ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..**

**కోసిగి, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని అధికారులంతా రాజకీయాలు చేయరాదని, ప్రజలకు సేవలు అందించే విషయంలో నిష్పాక్షపాతంగా వ్యవహరించాలని, ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తే అధికారులు కోర్టు మెట్లు ఎక్కాల్సి ఉంటుందని మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అధికారుల పనితీరుపై మండిపడ్డారు..మంగళవారం స్థానిక మండల సమావేశ భవనంలో ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశానికి మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా అజెండా రూపొందించిన అంశాలను వివిధ శాఖల అధికారులు సభకు నివేధించారు..ప్రతి అధికారివారి శాఖకు సంబందించిన నివేధికను అందించి వివరించడం జరిగింది..ఇందులో భాగంగా ఉపాధి హామీ శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపుపైకాస్తా గందరగోళం చోటు చేసుకుంది.. అలాగే పొదుపు లక్ష్మి పథకంలోని గ్రూప్ లీడర ్లను తొలగించాలని వస్తున్న వత్తిళ్లను నివారించాలని ఎంఎల్ఎ వారికి తెలిపారు.. అనంతరం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ అధికారులు నిష్పాక్షపాతంగా విధులు నిర్వర్తించాలన్నారు.. ముఖ్యంగా అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు..ఇలా చేస్తే కోర్టుకు వెళ్లాల్సి వస్తుంది.. అధికారులందరూ కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందన్నారు..సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు అధికారులు గౌరవం ఇవ్వడం లేదని కనీసం ప్రోటోకాల్‌ను కూడా అమలు చేయడం లేదని, గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగనన్న పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా చూసారని,కానీ ఈ ప్రభుత్వంలో మాత్రం అందుకు విరుద్దంగా అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు..అయితే ఈ ప్రభుత్వంలో కిందిస్థాయినాయకుల ఒత్తిళ్లతో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు..ప్రజలతో మమేకమై వారి మన్ననలను పొందాలని సూచించారు..ఇక గ్రామాల్లో అందరికి ఉపాధి కల్పిస్తూ వలసలు వెళ్ లకుండా మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు అవసరమైన విద్యుత్‌కు సంబందించినతీగలను, కేబుళ ్లను అందుబాటులో ఉంచేలా అధికారులు చొరవ చూపాలన్నారు..రానున్న వేసవిలో అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండాముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆసుపత్రిలో సరైన చికిత్సలను



అందించి రోగులకు సక్రమంగా మందులు సరఫరా చేయాలనివైద్యులను కోరారు.. ఈ సమావేశంలో జెడ్‌పిటీసీ పవిత్రపాటిల్, కో-ఆప్షన్ సభ్యులు షౌకత్‌అలీ, తహశీల్దార్ రుద్రగౌడ్, ఇంజనీర్లు మాలిక్, వీరేష్, మంజునాథ్, వ్యవసాయాధికారి రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్, ఎపివో మాధవశంకర్, ఏపియం సత్యమ్మ, ఎల్ఎల్‌సిఎఈ రవిప్రసాద్, మత్స్యశాఖ అధికారి నాగరాజు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయినీ, ఈవోఆర్‌డి, మేజర్‌గ్రామ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు..

**ఎంఎల్ఎ రాకతో పోలీసు బందోబస్తు:**

కోసిగి సర్వసభ్య సమావేశానికి మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.. సీఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ ఈ బందోబస్తును నిర్వహించారు..

## మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ.. సమావేశం..!

**: సభ అధ్యక్షులుగా మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా హాజరు**



**ఆత్మకూరు జనవరి 28 ప్రభాతవార్త :** పట్టణ అభివృద్ధి కోసం 24 వార్డుల అభివృద్ధి కౌన్సిలర్ల ఆశయమే అని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ మరుఫ్ ఆసియా సభా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు హాలో అభివృద్ధి అంశాల అజెండాను కౌన్సిలర్ల ముందు హాజరు పరచగా అందులో. తొమ్మిది 9 అజెండా అంశాలను , కౌన్సిలర్లు 8 అజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం బడ్జెట్ సంబంధించిన విషయాలు కౌన్సిల్ ముందు చర్చించారు పట్టణ అభివృద్ధి కోసం కలిసికట్టుగా ప్రజా సమస్యల్ని పరిష్కరించే విధంగా కౌన్సిలర్లు ముందుకు రావాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారు ఫ్ ఆసియా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ , కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పువ్వాడి దివ్య కౌన్సిలర్లు, కురుపాటి విజయ్ చౌదరి, హరి, ప్రకాష్ రావు, రంగస్వామి, పాణ్యం పార్వతి, బోయపర్వతమ్మ బోయ లక్ష్మమ్మ యూనిస్ సుగుణమ్మ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## బెల్ట్ షాపులపై దాడులు..

**కర్నూల్ హాస్పిటల్ జనవరి 27 ప్రభాతవార్త :** ఈరోజు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, కర్నూలు ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ గారు మరియు సిబ్బంది మరియ డిటిఎఫ్ సబ్ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది అందరు కలిసి కర్నూలు మండలం లో ని బెల్ట్ షాప్ నిర్వాయిస్తున్న స్థావరాల పైన దాడులు జరిపి, 128 మద్యం బాటిల్లు సీజ్ చేయబడింది మరియు మునగలపాడు గ్రామమునకు చెందిన వెంకటేశ్వరమ్మ వద్ద 15 ఎన్ డి పి ఎల్ మద్యం బాటిల్లు మరియు మహేశ్వరమ్మ వద్ద 18 మద్యం బాటిల్లు. ఉలచ్చాల గ్రామమునకు చెందిన వడ్డే రామకృష్ణ వద్ద 16 మద్యం బాటిల్లు, వడ్డే సు0కులమ్మ వద్ద 30 మద్యం బాటిల్లు. ఈ.తాండ్రపాడు గ్రామమునకు చెందిన తెలుగు శ్రీనివాసులు వద్ద 25 మద్యం బాటిల్లు మరియు గొల్ల రాంపుల్లయ్య 24 మద్యం బాటిల్లు స్వాదీనము చేసుకొని సదరు ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తెసుకొని కేసును నమోదు చేసినట్టు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు కే.చంద్రహాస్, రాజేంద్ర ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రెహన బేగం, ఇంద్ర కిరణ్ తేజ మరియు వారి వారి సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపినారు.



## అనుమానస్పద స్థితిలో ట్రాక్టరు డ్రైవరు మృతి



**కోవెలకుంట్ల, జనవరి 28,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణ శివారులో ట్రాక్టరు డ్రైవరు చిన్న దస్తగిరి అనుమానస్పందగా మృతి చెందిన సంఘటన మంగళవారము చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల పట్టణంలోని స్వామి నగరు కాలనీకి చెందిన చిన్నదస్తగిరి(26) అనుమాస్పందగా పొలాల్లో మృతి చెందాడు,. అతని తలకు గాయలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు.ఇతనిది ప్రేమ వివాహము, ఇతనికి బార్య పిల్లలు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే యస్ఐ మల్లికార్జునరెడ్డి సంఘటన స్థలాలికి వెళ్లి విషయాలను సేకరించి కేసు నమోదు చేశారు.

## చాపిరేవులో ఘోర ప్రమాదం

**- సిలెండరు పేలి ఇద్దరు మృతి.. 8మందికి గాయాలు**
**: క్షతగాత్రులను ఓదార్చిన శిల్పానాగినిరెడ్డి**





**నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి :**

అందరు లేచి సూర్యోదయమును చూసి పరవసిస్తారు కాని అ కుటుంబానికి తెల్లవారు జామున 4గంటలకే యమ పాశము గంట కొట్టింది, సిలెండరు రూపములో వచ్చిన ఇద్దరి ప్రాణాలను తీసుకుపోగా మరో 8మందిని పలుకరించింది. ఎక్కడో కాదు నంద్యాల జిల్లా కేంద్రానికి కూత వేటు దూరములో ఉన్న చాపరేవుల గ్రామంలో చోటుచేసుకుంది. నంద్యాల మండల పరిదిలోని చాపరేవుల గ్రామంలోవెంకటసుబ్బమ్మ వారి బందువుల కలిసి నాల్గు ఇల్లు పక్క పక్క ఒకదాని ఒకటి అనుకుని ఉన్నాయి. వెంకటసుబ్బమ్మ ఇంటికి బందువులు రాగా తెల్లవారు జామునే వంట చేయడానికి గ్యాస్‌సిలెండరు అన్ చేసి రైటర్ వెలిగించే లోపలే పేలి మొత్త నాల్గు కుటుంబాలకు సంబందించి ఇళ్ల పై కప్పు లేచి పడ్డాయి. దాని దాటికి ఒక్క దాని పక్కలో మరొకటివ అరపారు కలిగిన ఇల్లు కావడముతో మొత్తం నాల్గు ఇల్లు కూలి పోయాయి.దీనితో ఈ ప్రమాదములో దినేస్(10) వెంకటసుబ్బమ్మ ( 60) శిథిలాల కింద పడి మృతి చెందారు. మరో 8మందికి తీవ్రగాయాలతో బయట పడ్డారు. వారిని హుటా హుఇన నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు అనంతరము ఫైర్ సిబ్బంది వచ్చి శిథిలాల కింద ఉన్న దినేస్, వెంకటపసుబ్బమ్మ మృతదేహాలను బయటకు తీశారు. నంద్యాలప్రభుత్వం అసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను నంద్యాల మాజీ యంయల్ఎ శిల్పా రవిచంద్రారెడ్డి సతీమని శిల్పానాగినిరెడ్డి పరామర్శించా మెరుగైన వైద్యము అందించాలని అసుపత్రి సూపడెంట్‌తో చర్చించారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**- బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లె, జనవరి28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మార్కెట్‌యార్డు నందు కీ.శే.పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి సే ్నహితుల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా క్రికెట్ స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ముఖ్ య అతిథిగా పాల్గొని స్వయంగా క్రికెట్ ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం రెండు జట్ల క్రీడాకారులతో ఇందిరారెడ్డి స్వయంగా పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలకు బీసీ కుటుంబం ఎప్పటికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్రికెట్ టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు రాగద్వేషాలకు అతీతంగా టోర్నమెంట్‌ను నిర్వహించాలని క్రీడాకారులను సమానంగా ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకుడు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, సంగు శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, గుల్లదుర్తి హరి, విజయభాస్కర్‌రెడ్డి, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వార్త

**: వార్త-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ విభాగం అధ్యక్షులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి...**



**వెల్దుర్తి,జనవరి8,ప్రభాతవార్త**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన పత్రిక వార్త తెలుగు దినపత్రిక అని పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ విభాగం అధ్యక్షులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు.మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో అశోక్‌రెడ్డి స్వగృహంలో వెల్దుర్తి మండల వార్త తెలుగు దినపత్రిక పాత్రికేయుడు షేక్.అమీర్,చిన్నారి అర్‌హాన్‌తో కలిసి అశోక్‌కుమార్‌రెడ్డి వార్త-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వార్త పత్రిక యాజమాన్యానికి క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఏ సమస్య వచ్చిన అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారమయ్యేలా అందరి మన్ననలు పొందుతున్నది వార్త అన్నారు.

## స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ ప్రమాణస్వీకారం

**కర్నూలు హాస్పిటల్. జనవరి 28, ప్రభాతవార్తః**



విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఉమ్మడి కర్నూలు జిల్లా పాలకవీటి విజయకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ వెల్ఫేర్ ఆఫీస్ అధికారి ఉమాదేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, టిటిడి బోర్డు మెంబర్ శాంతిరామ్ హాజరయ్యారు.

# రైతులకు అన్యాయం చేసి.. వైసిపి నాయకులు మేలు చేసే.. హైవే పనులు జరుగ నివ్వం



**నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి**

నేషనల్ హైవే 167కె పేరుతో రైతులకుఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గ్రామ సభలో ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తీర్మాణముచేసిన రైతుల విన్నపాన్నిఏ మాత్రము లెక్క చేయకుండా నేషనల్ హైవే అధికారులు 167కె పనులు చేస్తే సహించమని మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మనందారెడ్డి అన్నారు. మంగళవారము 167కె నేషనల్ హైవే బూసేకరణ పనులు చేయరాదని కానాల గ్రామం వద్ద వందలాది మంది రైతులు హైవేపైనే దర్నా చేస్తు పనులను అడ్డుకున్నారు. వీరికి మద్దత్తుగా మాజీ యంయల్ఎ భూమాబ్రహ్మనందరెడ్డి సిపియం నాయకులు నిలిచారు. ఈ దర్నా వద్ద బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎలాగైన పనులు చేయాలని అదేశాలు ఉన్నాయని అదికారులు అన్నారు. ఈసందర్భముగా భూమా మాట్లాడుతూ రైతులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గ్రామ సభలో ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తీర్మాణము చేసిన రైతుల విన్నపమును ఏ మాత్రము లెక్క చేయకుండా నేషనల్ హైవే అదికారులు 167కె రహదారి కోసం బలవంతంగా భూసేకరణ చేయుటకు రావడము మంచిదికాదన్నారు. గతంలో యంపి,జిల్లా కలెక్టరు నేషనల్ హైవే జిల్లా మరియు జాతీయ అదికారులకు అరనేక విన్నతి పత్రాలు రైతు సమర్పించారని చెప్పారు. పేదమద్య తరగతి రైతులకు ఎక్కువ నష్టము కలుగకుండా నిర్వసితుల సంఖ్య తగ్గే విదముగా సేకరణ అవసరమైన రైతుల భూమి విస్తీరణకు తగ్గే విదముగా ఇప్పటికే ఉన్న ప్రభుత్వ రహదారి స్థలాన్ని జాతీయ రహదారికి ఉపయోగించుకోవాలని ప్రత్యామ్నాయపద్ధతిలో తగిన సూచనలు చేసి అ భూమిలో భూసేకరణ చేయమని అందుకుగ్రామంలో గ్రామ సభనిర్వహించామని 2013భూసేకరణ చట్టం అమలు చేమని కోరిన ఏ మాత్రము రైతుల విన్నపాలను పట్టించుకోలేదన్నారు. అదికాక మల్లీ సర్వేకు రావడాన్నిఇ ఇక్కడి రైతులు వ్యతిరేకిస్తున్నారన్నారు. సర్వే అదికారులు పెగ మార్కింగ్ పేరుతో రైతుల పచ్చని పొలాల్లో పోలీసులతో బలవంతముగా భూసేకరణ చేపట్టితే రైతాంగం తీవ్రంగా నష్టపోతారన్నారు. కావున సర్వే పనులు జరుపుకోకుండా వెనక్కి వెళ్లాని వారు రైతులు కోరుతున్నారని చెప్పారు. గతంలో నారాలోకేస్ పాదయాత్ర సమయంలో ఈ విసయాన్ని వినిపించామని భూమా చెప్పారు.అక్కడి నుండే రాష్ట్ర మాత్రి నారాలోకేష్‌కు పోన్ చేసి మాట్లాడారు. వెంటనే అదికారులకు అక్కడి నుండి పోన్ సమాచరము కూడా రావడము జరిగింది.అకార్యక్రమంలోజిల్లా రైతుసంఘం నాయకులు రామచంద్రుడు బాలవెంకట్ శంకరావ్ మనోహరు, చిన్నమ్మ, ప్రబాకరులు పాల్గొన్నారు.